నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
04 సెప్టెంబర్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



# అధికారుల రూల్స్ సామాన్యులకేనా..?

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు కార్పోరేషన్ అధికారుల పంజా కేవలం పేద, మధ్యతరగతి, సామాన్యులకేనా..? బడా బాబులకు వర్తించదా..? అని ఓ సామాన్యుడు నైజాం బాబు ప్రశ్నిస్తున్నాడు. గుంటూరు పరిధిలో శ్రీనివాసతోట 60వ రోడ్డులో మంగళవారం అక్రమ కట్టడాలు అంటూ గుంటూరు కార్పొరేషన్ అధికారులు తమ దృష్టికి వచ్చిన వాటిని జేసిబి సహాయంతో కూల్చుతున్నారు. అక్కడి బండ్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టుకోకుండా రకరకాలుగా కాలువలు, గోడలు, మెట్లు తదితరం అక్రమ కట్టడాలు అంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తున్నారని ఆ 36 ఏళ్ళ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు . ఒకవైపు వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోవైపు కూల్చివేతలతో పేదలు అల్లాడుతున్నారని మండిపడ్డాడు. ఆ రోడ్డులో ఐటిసి, పోలీస్ గ్రౌండ్స్ తదితర కట్టడాలకు ఆనుకుని చాలా అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటిని కూల్చేసే దమ్ము అధికారులకు, పాలకులకు ఉందా..! అని ప్రశ్నించారు నైజాం బాబు. అసలు అధికారులు అక్రమ కట్టడాలకు అనుమతి ఇవ్వకపోతే పరిస్థితి ఇంత దారుణంగా ఉండేదా అని ప్రశ్నించాడు. అయితే ఈ కూల్చివేతలు కూడా పారదర్శకంగా జరగడం లేదని కక్షపూరీతంగా, సిఫార్సుల మేరకు జరుగుతున్నాయని విమర్శించాడు. సామాన్య ప్రజల మీద తిరుగుబాటు చేసిన నాయకుల గతి ఏమయ్యిందో సంబంధిత అధికారులు తెలుసుకోవాలని సూచించారు. చివరిగా ఇడియట్ మూవీలో డైలాగ్ ను నైజాం బాబు గుర్తు చేశారు. గుంటూరు కార్పొరేషన్ కు, గుంటూరు-2 ఎమ్మెల్యే లుగా చాలా మంది అధికారులు, పాలకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ ఇక్కడ "ప్రజలు లోకల్" అని తెలుసుకోవాలని ఆ యువనిక విజ్ఞప్తి చేశాడు.

- ఐటిసి వంటి కట్టడాలు అధికారులు, పాలకులకు కనబడవా..!
- కనీసం నోటీసులు ఇవ్వకుండా కట్టడాలు పడేయడం దుర్మార్గం
- నైజాం బాబు.. ఓ సామాన్యుడి ఆవేదన






# ఒకే ఒక్కడు ఈవోపిఆర్‌డి

- వైసీపీతో అంట కాగిన ఈ ఓపిఆర్డీకే ఇన్‌చార్జి బాధ్యతల యోచన
- మండలంలో ఈవోపీఆర్డినే కింగ్ మేకర్ సబార్డినేటు దెబ్బకు పంచాయతీ సెక్రటరీల విలవిల
- ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఏపీఓ విధులకు డుమ్మా

**వినుకొండ మేజర్ న్యూస్:** మండలంలో కీలకపాత్ర పోషిస్తూ అన్ని శాఖలను శాసిస్తున్న ఏకైక వ్యక్తిగా మండల ఈవో పి ఆర్ డి పేరు గడించారు. నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం లో గల ఎంపీడీవో కార్యాలయంలో ఏ అధికారి ఎంపీడీవో గా వచ్చిన, అతను రాకముందే వారిపై అభియోగాలు మోపి రాకుండా చేయడం, స్థానిక నాయకులతో కుమ్మక్కై, నీకు సగం నాకు సగం అంటూ దోచుకోవడం పరిపాటిగా మారింది.. గతంలో పలుమార్లు ఎంపీడీవోలుగా, పలువురు బాధ్యతలు చేపట్టిన, సంబంధిత నాయకులచే, స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లడం, వారిని బాధ్యతలు తీసుకున్న వెంటనే ,మరో చోటకు బదిలీ చేయడం వంటి పరిస్థితులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఈ మండలంలో మండల పరిషత్ అధికారిగా ఏళ్ల తరబడి ఇన్చార్జిలో పాలనలోనే సాగుతుంది. ఇ పిఓపిఆర్డి విధులు శానిటేషన్ క్లోరినేషన్ వంటివి కాగా, అవి గాలికి వదిలేసి అధికారులను రాకుండా చేయడమే ఇక్కడ పనిచేస్తున్న ఈవోపీఆర్డీకి పని గా మారింది. ఇటీవల కాలంలో ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఒక మహిళను సైతం నాయకులచే అభియోగాలు మోపి, వచ్చిన వెను వెంటనే తిరిగి పంపించేందుకు కుట్రలు చేయడంలో ఇతనే కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్థానికులు కార్యాలయ సిబ్బంది, ప్రజలు అంటున్నారు. ఎంపీడీవో గా మంచి అనుభవం, పలుమార్లు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న ప్రస్తుతం ఉన్న ఎంపీడీవోని వెనక్కు పంపించేందుకు సిద్ధపడుతుండగా,ఇతనికి ఆ ప్రభుత్వం ఈ ప్రభుత్వమనే తేడా లేకుండా, వారికి లంచాలు ఇచ్చి వారిచే

మిగతా 2వ పేజీలో



# కోగంటి వారి పాలెంలో పల్నాడు వైద్య బృందం క్యాంప్ ఏర్పాటు

**పల్నాడు మెడికల్, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల కారణంగా తల్లడిపోతున్న ప్రజలను ఆదుకొని వారికి వైద్య సేవలు అందించేందుకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నడుం కట్టారు. మంగళవారం పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోగంటి వారి పాలెం గ్రామానికి జిల్లా డిఎం అండ్. హెచ్ ఓ రవి ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి అక్కడ వైద్య సేవా. కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి ఆధ్వర్యంలో వైద్యులు అక్కడ ప్రజలను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేసి వరద ప్రభావిత ప్రాంతంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అంతేకాకుండా గ్రామంలోని ప్రజలకు పూర్తి భరోసా కల్పించారు. వైద్య క్యాంపు ఏర్పాటు చేసి అక్కడికి స్థానికులు పిలిపించి వైద్య పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అధిక వర్షాలు, పారిశుద్ధ్య లోపం వరదల వల్ల వచ్చే వ్యాధులు, నివారణ చర్యలను ప్రజలకు వివరించారు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వైద్యాధికారులు స్పందించిన తీరును పలువురు గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.



# వరద బాధితులకు అండగా పెదకాకాని జన సేన సైనికులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు రావడంతో నిరాశ్రయులైన వరద బాధితులకు పెదకాకాని జనసేన సైనికులు అండగా నిలబడ్డారు పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం సుందరయ్య కాలనీ, దర్గా ఏరియా లో ఇండ్లలోనికి వర్షపు నీరు రాగా ప్రభుత్వం వారు లూథర్ గిరి ఏరియాలో వున్న స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వున్న భాదితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో 200 మంది బాధితులకు అన్నదాత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సైనికులు విపత్తుల సమయంలో తమ మానవతావాదాన్ని చాటుకుంటున్నారని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు ఎన్నుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు జనసేన క్రియాశీలక నాయకుడు పెదకాకానికి చెందిన వీరిశెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో వెతకాకాని మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుమ్మాల శివ నారాయణ కే గోపి శంకర్ యడ్లపల్లి సాంబశివరావు కుప్పల రాము తోట సాయికిరణ్ మహిళా శ్రీనివాసరావు బండారు శ్రీనివాసరావు నాగసాయి పసుపులేటి శివకృష్ణ ఆలపాటి రవి పూల మాధవ్ రాఘవ యడ్లపల్లి జయరాం పుప్పాల పవన్ తెలుగుదేశం పార్టీ నాయకులు పుప్పాల సాంబశివరావు బండారు రాము, జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్లు బాగు చేయండి



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మున్సిపల్ పరిధి లోని అంతర్గత రోడ్లు మరియు స్టేట్ హైవే అనుసంధాన రోడ్లు కు ప్యాచ్ వర్క్ చేయాలని, కోరుతూ సీపీఎం తెనాలి ఏరియా కమిటీ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు. గత కొద్ది రోజులుగా తెనాలిలో అత్యంత ఎక్కువ వర్ష పాతం నమోదైందని, ఆ వర్షానికి రోడ్ల పై గుంతలు ఏర్పడ్డాయని, వున్నవి పెద్దవిగామారి, వాటి తో పాటు అక్కడక్కడ రోడ్లకు క్రాకులు మరియు అడ్డంకులు ఏర్పడ్డాయి అని, వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి అని, వెంటనే వాటిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని వినతి పత్రం లో కోరారు. ప్రమాద కరమైన స్పాట్లకు మార్కింగ్ ఇవ్వాలని కోరారు. పార్టీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మరియు హుస్సేన్ వలి కమిషనర్ గారిని కలిసిన వారిలో ఉన్నారు.

## వరద బాధితులకు ఆహారం అందించిన రోటరీ క్లబ్



తెనాలి మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో కృష్ణ నది పరివాహక లంక గ్రామాలలో వచ్చిన వరదల కారణంగా కొల్లిపర మండలం తూములూరు గ్రామం హైస్కూల్లో పునరావస కేంద్రంలోని బాధితులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు,ఈదర వెంకట పూర్ణ చంద్ , గుత్తా వెంకటరత్నం,నల్లూరి వెంకటేశ్వర రావు, చిన్న కోటిరెడ్డి, కేసన కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు, నిత్యావసరాలు పంపిణీ



**తెనాలి టౌన్ న్యూస్ :** నిరుపేదలకు, ఆహారం, బట్టలు అందించిన, మదర్ థెరిసా ఫ్రెండ్ సర్కిల్, నేషన్ బిల్డర్స్ సంస్థలు.స్థానిక బాలాజీ రావు పేట, శివారు ప్రాంతంలో గల ఎర్ర లింగయ్య కాలనీలో మంగళవారం నిరుపేదలకు ఆహారంతో పాటు నిత్యావసర వస్తువులు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ సభ్యుడు,బి.టి.వి.ఎస్ నారాయణ మాట్లాడుతూ ఎర్ర లింగయ్య కాలనీలో పేదలకు వస్త్ర దానం అన్నదానం కార్యక్రమానికి మిత్రుల సహకారంతో చేపట్టామని చెప్పారు. దాతృత హృదయ భావంతో ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో,ఏ ప్రసాద్, కొత్త రామారావు, చావలి రాజేంద్రప్రసాద్ , లక్ష్మీనారాయణ ఇక్కుర్తి లక్ష్మీనారాయణ, ఫణీంద్ర, మధుబాబు,రమేష్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ ప్రతాప్ కుమార్



**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్ :** తెనాలి రూరల్ మండల పరిధిలోని ఏడవ తారీఖున జరుగునున్న వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి అని తెనాలి రూరల్ ఎస్సై సిహెచ్ ప్రతాప్ కుమార్ తెలిపారు రూరల్ మండల పరిధిలోని మేజర్ పంచాయతీలైన కొలకలూరు నందివెలుగు అంగల కుదురు సంఘం జాగర్లమూడి తదితర గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వినాయక స్వామి వారి విగ్రహాల ఊరేగింపులకు తెనాలి డిఎస్పి వారి కార్యాలయం వద్ద అనుమతులు పొందాలని అట్టి అనుమతు లేని వారిపై ఊరేగింపులు నిషేధించడం జరుగుతుందని వారు తెలిపారు వినాయక స్వామి విగ్రహాల మండపాల వద్ద కమిటీ వారు ఊరేగింపు సమయంలో ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రతాప్ కుమార్ హెచ్చరించారు.

## బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన భారీ వర్షాలకు వరదకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటే వారిని కాపాడాల్సిన కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య దుయ్యబట్టారు. స్థానిక ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సాంకేతిక నిపుణులు వర్షాలపై గత నెల 28వ తేదీనే నివేదికలు ఇచ్చినప్పటికీ ప్రజల్ని అప్రమత్తం చేయటంలో మరియు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని దీనికి పూర్తిగా చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల సూచనలను ఉన్నప్పటికీ అధికారులను అప్రమత్తం చేయకుండా పూర్తిగా నష్టం జరిగిన తర్వాత జరిగిన నష్టాన్ని అధికారులపై నెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కరకట్ట మీద నివసిస్తున్న చంద్రబాబు నాయుడు తన ఇల్లు మునగకుండా బుడమేరు గేటు ఎత్తివేసే ఆదేశాలు ఇవ్వటంతో విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలకు వరద ముప్పు వచ్చిందని, వరద ముప్పు నష్టానికి చంద్రబాబు నాయుడు నిర్లయాలే కారణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా పబ్లిసిటీ వ్యామోహంతో గోదావరి పుష్కరాల సమయంలో ప్రాణ నష్టం జరగడానికి ఆయనే కారణమయ్యారని తిరిగి ఇప్పుడు వాతావరణ శాఖ హెచ్చరించినా కానీ నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహరించటం వల్లే ఇంత భారీ నష్టం జరిగిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా వారిని ఆదుకోవాలని ఆయన సూచించారు.

## అష్టలక్ష్మి అమ్మవారికి లక్ష గాజుల అలంకరణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక అరండల్ పేట శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో శ్రావణ మాస కోటి కుంకుమార్చన మహోత్సవంలో భాగంగా అమావాస్య మంగళవారం అమ్మవారి లక్ష గాజుల అలంకరణ నిర్వహించారు. మూల విరాట్ కు విశేష అభిషేకాలు, అర్చనలు, గోపూజ, శ్రీ చక్ర అర్చన లక్ష గాజులతో అలంకరణ నిర్వహించారు. సుహాసిని లచే లలితా సహస్రనామ కోటి కుంకుమార్చన జరిగింది. హోమ పూర్ణాహుతి, భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగాయి. భక్తులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు

# సింగిల్ విండో పాలసీని ప్రవేశపెట్టడంలో అధికారులు విఫలం..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సింగిల్ విండో పాలసీని ప్రవేశపెట్టడంలో అధికారులు విఫలం చెందారని హిందూ ఐక్య పోరాట వేదిక అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల గోపికృష్ణ అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి హిందువులకు అతి ముఖ్యమైన, పవిత్రమైన పండుగ. అలాంటి పండుగకి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం హిందువుల మనోభావాలను గుర్తించి వినాయక చవితి పందిర్ల నిర్వాహకులు ఇబ్బంది పడకుండా సింగిల్ విండో పాలసీని ప్రవేశపెట్టింది. ఈ పాలసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల మంచి జరగకపోగా అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉంది. ఇంకా నాలుగు రోజుల్లో వినాయక చవితి పండుగ మొదలవు బోతుండగా ఇంతవరకు 90 శాతం మంది నిర్వాహకులకు పర్మిషన్ లెటర్ లు అందకపోవడం విచారకరం. పోలీస్ స్టేషన్ కి వెళ్లిన పందిరి నిర్వాహకులపై పోలీసులు చేతివాటాన్ని చూపించడం బాధాకరం. ఒకప్పుడు కంటే నేడు పర్మిషన్లు తీసుకోవడం కత్తి మీద సాము అయ్యిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య పోరాట వేదిక కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ బెహరా విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి మాధవ శర్మ బీజేపీఎం జిల్లా కార్యదర్శి నాని మాదిగ తాడికొండ పవన్ కుమార్ శర్మ సత్య చందు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఒక్కడు ఈవోపిఆర్డి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత నాయకులకు చెప్పించుకుని, అతనే మండలంలో కింగ్ మేకర్ గా ,వన్ మెన్ ఆర్మీగా సాగుతున్నారు. గతంలో పనిచేసిన అశోక్ బాబు అనంతరం ఎంపీడీవోగా సీతారామయ్య తో పాటు వెంకటరెడ్డిలు రాగా వారిని తక్కువ కాలంలోనే తిరిగి వెనక్కి పంపించి, ఇతనే ఇన్చార్జ్ ఎంపిడివోగా కొనసాగారు. ఎక్కడో బయట నుండి వచ్చే ఈ ఓ పి ఆర్ డి ,అతనికి నచ్చినప్పుడు రావడం, లేనియెడల వచ్చిన రోజు రికార్డులలో అన్ని సంతకాలు పెట్టుకోవడం వంటివి ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. ఇక్కడే సబార్డినేట్ గా పనిచేస్తున్న ఒక మహిళ ఉద్యోగిని పంచాయతీ కార్యదర్శులను బెదిరించి వారి రికార్డులను మాయం చేస్తానని పలుమార్లు వారిచే పనులు చేయించుకోవడం, ఆమె చెప్పిందే వేదంగా మండల కార్యాలయంలో కొనసాగుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అంట కాగిన ఈవోపీఆర్డీకి, ఇప్పుడు నాయకులు కూడా సహకరించడం అంటే తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్త లకు అన్యాయం చేయడంతో పాటు, గత ప్రభుత్వంలో చేసిన పనులను మెచ్చుకొని ఇతని ఉంచినట్లు అవుతుందని పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అవినీతిలో కూరుకు పోయిన వ్యక్తిని ఇన్చార్జి ఎంపీడీవో గా ఉంచితే పరిస్థితులు తార్మా రావడంతో పాటు మండల ప్రజలకు అన్యాయం జరుగుతుందనే భావన మండల వాసులకు నెలకొంది. ఇటీవల కాలంలో ఎక్కడ ఏపీవోగా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆమె తిరిగి వెళ్లేంతవరకు విధులలో చేరనని నేటికీ విధులకు రాకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈవోపీఆర్డి ఏపీవోలు కలిసి ఎనర్జీ ఎస్ పనులలో పనులు చేయకుండానే ఎంత దోచుకున్నారు అనే విషయం బయట పడుతుందని భయంతో ఈమెను ఇక్కడ నుండి పంపించేందుకు కుట్రలు చేస్తున్నారని అభియోగాలు లేకపోలేదు. ఏది ఏమైనా ఏళ్ల తరబడి బొల్లాపల్లి మండలంలో ప్రత్యేక అధికారులు, ఇన్చార్జిల పాలన సాగుతుందని ఇకనైనా పర్మినెంట్ ఉద్యోగిని ఉంచి ,ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేయాల్సిందిగా పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విజయవాడకు ఆహార పదార్థాల పంపిణీ : కమిషనర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ నగరంలోని ముంపు ప్రభావిత ప్రజలకు గుంటూరు నగరపాలక సంస్థ తరుపున బిస్కెట్స్, పాలు, బ్రెడ్, పులిహోర అందిస్తున్నామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల వలన విజయవాడ నగరంలోని అనేక ప్రాంతాల్లో ప్రజలు ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ , సంచాలకులు హరి నారాయణ మురగన్ ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ తరపున ఆదివారం పాలు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్, బ్రెడ్ ప్యాకేట్స్ అందించామని, సోమవారం కూడా షుమారు 55వేలు పులిహోర, 31,200 వేల వాటర్ బాటిల్స్, 52 వేలు బిస్కెట్ ప్యాకెట్స్, 23 వందల బ్రెడ్ ప్యాకెట్లు అందిస్తున్నామని తెలిపారు. ఆహారం, వాటర్ బాటిల్స్ లను విజయవాడకు ప్రత్యేక వాహనాల ద్వారా పంపిస్తున్నామని,



విజయవాడలోని పర్యవేక్షణ అధికారులు అందే వరకు జీఎంసి నుండి ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు.

# వరద బాధితులకు ఆహార పంపిణీ చేసిన శ్రీశైలభక్త సేవా సమితి సభ్యులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా పరివాహ ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. నీరు, ఆహారం దొరకక అనేక ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వ పరం గా పలు సేవలు అందితున్నప్పటికి అనేక ప్రాంతాల ప్రజలకు సాయం అందడం ఆలస్యమవుతుంది. ఈ పరిస్థితిని గమనించిన తెనాలి పట్టణానికి చెందిన శ్రీశైల భక్త సేవా సమితి బృందం తమ వంతుగా మంగళవారం వరద బాదితుల కోసం ఐదు వేల బోజన ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్లు సిద్ధం చేసారు. కృష్ణా జిల్లా తోట్ల వల్లేరు గ్రామానికి తరలిస్తున్నారు. స్థానిక ఏంఆర్ఓ కుసుమ,విస్సప్ప మేరకు తాము ఆహారాన్ని పంచేందుకు ప్రత్యేక వాహనం లో ఆహారాన్ని తీసుకువెళుతున్నట్లు సేవా సమాజం వారు తెలిపారు. గత రాత్రి కొల్లిపర మండలం హనుమాన్ పాలెం బాధితుల కోసం 500 మందికి సరిపోను ఆహార పదార్థాలను అందించారు. కార్యక్రమం లో సేవా సమితి అధ్యక్షులు ఏ.



వి. సుబ్బయ్య, కార్యదర్శి పరిమి గోవర్ధన్, కోశాధికారి కోనా బ్రహ్మ నందం గుప్త, సభ్యులు పూర్ణ, సత్యనారాయణ, రవీంద్ర, భారతి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అగ్రికల్చరల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని పెద కొండూరు గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం అగ్రికల్చరల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు డిఏఓ ఎన్ .వెంకటేశ్వర్లు, ఏ డి ఏ ఉషారాణి, మండల వ్యవసాయ అధికారి పి. శిరీష శాస్త్రవేత్తలు పాలడుగు సత్యనారాయణలు. పరిశీలించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్నటువంటి వరి పొలాలను పరిశీలించిన తర్వాత పొలాలు దెబ్బ తినకుండా తగు. సూచనలు చేశారు . వరి పొలాలనుండి నీరును బయటకు పంపించిన వెంటనే బూస్టర్ డోస్ గా 25 కేజీల యూరియా 15 కేజీల పొటాషియం ఎకరానికి తప్పనిసరిగా వేయాలని తెలిపారు .అప్పుడు వరి పంట తిరిగి మామూలు స్థితికి వస్తుందని తెలియజేశారు . కృష్ణా నది వరదల వల్ల మునిగిపోయినటువంటి లంక పొలాలను పూర్తిస్థాయి పంట నష్టంగా పరిగణిస్తామని తెలియజేశారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సుబ్బారావు ఆదేశాలతో కొలకలూరు బీసీ కాలనీలో మందులు పంపిణీ



**తెనాలి మేజర్ న్యూస్ :** కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వ్యాధులు ప్రభావితం కాకుండా కొలకలూరు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ సిహెచ్ సుబ్బారావు ఆధ్వర్యంలో రూరల్ మండలం కొలకలూరు గ్రామం బీసీ కాలనీ యందు మంగళవారం ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు కాలనీవాసులకు మందులు పంపిణీ చేశారు బీసీ కాలనీ గ్రామానికి పల్లప్రాంతం కావటంతో కాలనీలో వర్షపు నీరు నిలిచి అక్కడ ఉన్న ప్రజలకు పలు అంటూ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యల కై జలుబు, జ్వరము ,ఒళ్ళు నొప్పులు, ఐరన్ టాబ్లెట్స్ యాంటీబయాటిక్ పలు రకాల మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏఎన్ఎం బి. గజలక్ష్మి ఏఎన్ఎం ఆర్ .జ్యోతి కాలనీవాసులకు ఆరోగ్య సూత్రాలను పాటించాలని కాసిన నీళ్లు త్రాగాలని జ్వరము ,జలుబు చేసిన వెంటనే మాకు సమాచారం అన్న ఇవ్వండి లేదా కొలకలూరు ప్రాథమిక వైద్యశాల కి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని తగు మందులను పొందవచ్చునని డాక్టర్ సుబ్బారావు ఇతర సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారు తెలిపారు.

# మునిగిన పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు

**పొన్నూరు, మేజర్ న్యూస్ :** ఇటీవల వర్షాలకు నీట మునిగిన పొలాలను మంగళవారం వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు సందర్శించి పలు సూచనలు చేశారు. డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ లాంచ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ ప్రతిభ శ్రీ మరియు డాక్టర్ కిషోర్ వర్మ వాళ్ల బృందం వర్షాలకి మునిగిపోయిన వరి పొలాలను సందర్శించి రైతులకు సూచనలు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితులలో వారు రైతులకు కొన్ని సూచనలు చేశారు .వరి పొలంలో ఉన్న నీటిని వెంటనే బయటికి పంపి వేయాలని వారు తెలిపారు.ప్రతి ఎకరానికి



బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా మరియు 10 నుండి 15 కిలోల మ్యూ రేట్ ఆఫ్ పొటాషియం వేసుకోవాలని వారు సూచించారు. ముందస్తు జాగ్రత్తగా ప్రతి ఎకరానికి క్లోరో పరిపాస్ 20 ఈసీ 400 మిల్లీలీటర్లు మరియు కార్బండిజం మరియు మ్యాంగో ఒక్కొక్కటి కలిపిన మందు 600 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పైరు మీద పిచికారీ చేయాలని తెలిపారు. పొటాషియం నైట్రేట్ (మల్టీకే లేదా 13 0 45 ) ఒక కేజీ ఒక ఎకరం చొప్పున పిచికారి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాట్ శాస్త్రవేత్తలతో పాటు స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ వి. రామకోటేశ్వరి, స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, వెల్లలూరు గొల్లమూడిపాడు వివిఏలు అశ్విని, అరుణ మరియు వెలలూరు గొల్లముడిపాడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పొట్లాలు పంపిణీ చేసిన మండల తెలుగు యువత అధ్యక్షుడు నరేష్



**తుళ్లూరు: మేజర్ న్యూస్ :** మంగళవారం నాడు రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు మండలం లో కృష్ణానది ముంపు కు గురైన హరిచంద్రపురం, రాయపూడి గ్రామాలలో మరియు తుళ్లూరులోని వడ్డెర కాలనీలో మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్ చౌదరి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. నరేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు స్ఫూర్తి, తాటికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే తెనాలి కుమార్ ఆదేశాలతో వరద బాధితులకు ఆకలి తీర్చడానికి ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సాధారణ పరిస్థితిలో నెలకొనేంతవరకు తెలుగుదేశం పార్టీ ,తెలుగు యువత వరద బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## గణనాథుని ఉత్సవాలకు అనుమతులు తీసుకోవాలి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా మండల గ్రామాల్లోని ప్రజలు విగ్రహాల ఊరేగింపులకు అనుమతులు తీసుకోవాలని దుగ్గిరాల ఎస్సై వెంకట రవి తెలిపారు. వినాయక చవితి కి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వెంకటరవి అన్నారు. వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి అనుమతులు తీసుకోవాలని విగ్రహాల ఊరేగింపులకు డిఎస్పి కార్యాలయం వద్ద అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతులు లేని విగ్రహాల ఊరేగింపు నిషేధించడం జరుగుతుందని ఎస్ఐ వెంకట రవి అన్నారు. వినాయక విగ్రహాల మండపాల వద్ద కమిటీ మెంబర్లు విగ్రహాల వద్ద రాత్రిపూట మెలకువగా ఉండాలని ఊరేగింపు సమయాల్లో ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల గ్రామాల ప్రజలకు ఎస్సై వెంకట రవి హెచ్చరించారు .శనివారం నాడు జరుపుకునే వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై వెంకట్ రవి అన్నారు.

## అకాల వర్షాలకు నీటమునిగిన పొలాలను సందర్శించిన కూటమి ప్రభుత్వ నాయకులు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పొన్నూరు మండలంలోని నండూరు, చిన్న ఇటికంపాడు, పెదపాలెం, వల్లభరావు పాలెం, కసుక్రరు, సీతారామపురం, ఉప్పరపాలెం, పెద్ద ఇటికంపాడు గ్రామాలలో పర్యటించి ముంపుకు గురైన పంట పొలాలను మంగళవారం సందర్శించారు . అకాల వర్షం కారణంగా దెబ్బతిన్నటువంటి పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను శాసనసభ్యుల మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని, తమ సమస్యల పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అకాల వర్షాలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి నాదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వారు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో, పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంటరీ విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, కూటమి ప్రభుత్వ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నిత్యావసరాలు పంపిణీ చేసిన అసిస్ట్




చిలకలూరిపేట మేజర్ న్యూస్ : చిలకలూరిపేట లోని ప్రముఖ స్వచ్ఛంగా సేవా సంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రెండు లక్షల విలువైన నిత్యవసర సరుకులను 150 మంది ఒంటరి మహిళలకు అందజేశారు. వీరికి నిత్యవసరాల్లో భాగమైన బియ్యం, కందిపప్పు వంట నూనె గోధుమపిండి అందజేశారు. ఈ సహాయాన్ని హైదరాబాద్కు చెందిన కే.ఎస్. ఏ సంస్థ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జాస్తి రంగారావు అసోసియేట్ డైరెక్టర్లు కృష్ణ హరీష,జి సూర్యనారాయణ, విష్ణుప్రియ కోఆర్డినేటర్లు డేవిడ్, దుర్గారాణి, తదితరులు పాల్గొన్నారు..

## దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



నరసరావుపేట, మేజర్ న్యూస్ : విజయవాడ కనక దుర్గమ్మ అమ్మవారిని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. వరదలు, తద్వారా ఏర్పడ్డ అవస్థలు నుండి రాష్ట్ర ప్రజలను మరీ ముఖ్యంగా విజయవాడ నగర వాసులను కాపాడాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.

## విగ్నేశ్వర నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సీఐ



సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ : వినాయక చవితి అనంతరం గణేశుని విగ్రహాల నిమజ్జనానికి ముప్పాళ్ళ మండల పరిధిలోని ముప్పాళ్ళ కాలువ, దమ్మలపాడు కాలువ,నార్నె పాడు కాలువ, రామకృష్ణాపురం కాలువ లను పరిశీలించామని సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సిఐ యం.రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన ఆయా ప్రాంతాల పరిశీలించి పాత్రికేయులతో మాట్లాడుతూ వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని,వినాయక స్వామి వారి విగ్రహం ఏర్పాటుకు ఆ కమిటీ పూర్తి బాధ్యతలు వహించి నిమజ్జనం అయ్యేంతవరకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా శాంతియుతంగా ఊరేగింపు జరుపుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే పూర్తి బాధ్యత కమిటీదేనని హెచ్చరించారు.వినాయక పందిటి గాని, విగ్రహం పెట్టే ప్రదేశం రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లు,ఫ్లెక్సీలతో రోడ్లపై రాకపోకలకు అంతరాయం కలిగించరాదని,బాణసంచా కాల్చ రాదని,ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి తప్పనిసరి అని, మద్యం, మత్తు పదార్థాల వంటివి సేవించరాదని, పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.,షార్ట్ సర్క్యూట్ సమస్యలు,క్రాకర్స్ లాంటి పేలుడు పదార్థాలు,గణేశుని మండపాలకు అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని సి ఐ కోరారు.

## వరద బాధితులకు చేయూత



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : విజయవాడ పరిసర ప్రాంతాల్లోని వరద బాధితులకు సత్తెనపల్లి నియోజకవర్గంలోని డిఆర్డిఏ- వెలుగు గ్రామ సమాఖ్యల ద్వారా ఆహారము, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ కి సిద్ధం చేశారు. మంగళవారం ప్రత్యేక వాహనాన్ని మండల పరిషత్, వెలుగు సిబ్బంది ప్రారంభించి, తరలించారు. సత్తెనపల్లి, ముప్పాళ్ల, రాజుపాలెం, నెకరికల్లు మండలాల నుండి నుండి 500లు, ముప్పాళ్ల మండలం నుండి 500 ల పులిహోర పాకెట్స్ , రాజుపాలెం , నెకరికల్లు మండలాల నుండి 1000 బిస్కెట్ పాకెట్స్ వరద బాధితుల సహాయార్థం ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మండల పరిషత్ ఏవో , నాలుగు మండలాల వెలుగు అధికారులు ఉన్నారు.

# ధరలు తగ్గించటంలో కేంద్రం వైఫల్యం

### -సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్




వినుకొండ, మేజర్ న్యూస్ : దేశంలో పెరిగిన అధిక ధరలను నియంత్రించుటలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని పెరిగిన అధిక ధరలను తగ్గించాలని, వరద బాధితులను వెంటనే ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశవ్యాప్త ఆందోళనల పిలుపులో భాగంగా వినుకొండ పట్టణంలో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ధరల పెరుగుదలను అరికట్టాలని పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్ లో బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ 2014లో దేశంలో అధికారంలోకి వచ్చిన కేంద్రం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తానని ప్రజలను నమ్మబలికిందని కానీ రాష్ట్రంలోనూ దేశంలోనూ పెరిగిన ధరలు తగ్గించకపోగా ధరల భారాలు పెరిగిపోయి ప్రజలు అల్లాడిపోతున్నారని గత పది సంవత్సరాలుగా దేశంలోనూ రాష్ట్రంలోనూ ధరాభారాలతో సామాన్యుడు కొనుగోలు శక్తి పడిపోయిందని ప్రజలు కొనుగోలు చేసే సరుకులు, వస్తువులపై 200, 300 శాతం పైబడి ధరలు పెరిగిపోయాయని సామాన్యుడి కుటుంబాలు జీవించే పరిస్థితులు కను మరుగుతున్నాయని జిడిపి పడిపోయి దేశం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సిపిఐ ఆధ్వర్యంలో బిజెపి హటావో దేశ్ కి బచావో నినాదంతో దేశంలో భారతీయ జనతా పార్టీ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగుతున్నాయని ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు దేశంలో బిజెపిని తిరస్కరించారని ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి బిజెపి అధికారాన్ని కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల వరదల వల్ల ప్రజలు రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి కేంద్రం వెంటనే సహాయంగా 5వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం ఇటీవల కురిసిన వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయారని వ్యవసాయ అధికారులు పంట నష్టాలను వెంటనే అంచనా వేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని, విజయవాడ నగరంలో వరదల వల్ల ప్రవాహం లో మునిగిపోయి న గృహాల వారికి తక్షణ సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కృష్ణ గుంటూరు గోదావరి జిల్లాల్లో నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్. వందనం, పినబోయిన వెంకటేశ్వర్లు,ఎ. పవన్ కుమార్, షేక్ కిషోర్, కే. మల్లికార్జున, సాంబయ్య, సోమవరపు దావీదు, ధూపాటి మార్కు, పి.వెంకట వెంకటేశ్వర్లు, యూనిస్, రాములమ్మ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చివరి బాధితుడికీ సాయం అందిస్తాం

- అందరికీ ఆహారం, తాగునీరు అందిస్తున్నాం
- సీఎం ఆదేశాలతో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన డాక్టర్ చదలవాడ



నరసరావుపేట, మేజర్ న్యూస్ : చరిత్ర ఎరుగని విపత్తుతో నీట మునిగిన విజయవాడ నగరాన్ని పూర్వ స్థితికి తీసుకొచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు విజయవాడ నగరంలోని 40వ డివిజన్ భవానీపురం బస్టాండ్, బాల భాస్కర్ నగర్లో పర్యటించారు.వరద బాధితులకు భరోసా కల్పించారు.గత ప్రభుత్వ హయాంలో కాలువలను శుభ్రం చేయకపోవడం, సిల్టు తొలగించకపోవడం, పూడిక తొలగించకపోవడంతోనే వరద ముప్పు తలెత్తిందన్నారు. ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనేంత సమర్థవంతమైన నాయకత్వం మనకు ఉందన్నారు.చంద్రబాబు నాయుడు గత మూడు రోజులుగా విజయవాడలోనే మకాం వేసి మరీ పనుల్ని పర్యవేక్షిస్తున్నారన్నారు.త్వరలోనే మొత్తం వ్యవస్థను మెరుగు పరిచి,ప్రతి బాధితుడికి సైతం న్యాయం చేస్తామన్నారు.ప్రతి గడపకూ సాయం అందించిన తర్వాతనే ఇంటికి వెళ్లానని చెప్పడం చంద్రబాబు నాయుడి పనితనానికి,పట్టుదలకు నిదర్శనం అన్నారు.గత ఐదేళ్ళ జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో విపత్తులు వచ్చినా,ఏ ఒక్క బాధితుడికి న్యాయం చేసిన దాఖలాల్లేవున్నారు.చివరికి పరిస్థితిని గమనించే పరిస్థితి కూడా లేదున్నారు.గాల్లో తిరిగి తప్పించుకునే జగన్ రెడ్డి.. ఇప్పుడు ఏదో ఉద్ధరించినట్లు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విజయవాడ మొత్తాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నారని,అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు.

# పెదమద్దూరు హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : పెదమద్దూరు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి భవిష్యత్తులో వరద ముంపు నుండి గ్రామాన్ని రక్షిస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. అమరావతి మండలం పెదమద్దూరులోని ముంపు ప్రాంతాల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. వరదలతో ఇబ్బందులు పడుతున్న బాధితులను ఎమ్మెల్యే పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు రోజులుగా వరద నీటిలోనే లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాస్త వరదలు తగ్గుముఖం పట్టడం ఊరటనిస్తుందన్నారు. అరవై సంవత్సరాల్లో ఎన్నడూ లేని వరద పెదకూరపాడు నియోజకవర్గంలో వచ్చిందన్నారు. మరో రెండు రోజుల్లో మళ్ళీ వర్షాలు పడతాయన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నాయకులు,గ్రామ పెద్దలు,అధికారులను సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. 2014 టిడిపి ప్రభుత్వం అధికారంలో రాజధానిని కలుపుతూ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడితే వైసిపి ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందన్నారు. దీని కారణంగానే పెద మద్దూరు గ్రామం ముంపుకు గురైందన్నారు. భవిష్యత్తులో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి గ్రామాన్ని రక్షించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ముంపుకు గురైన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి పూర్తి స్థాయి సౌకర్యాలను కల్పించినట్టు చెప్పారు. మూడు రోజులుగా నిరంతరం శ్రమిస్తూ ప్రతి అవకాశాన్ని వినియోగిస్తూ సహాయక చర్యలు చేపట్టామన్నారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నిల్వ ఉన్న నీటితో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ప్రాంతంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు





**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని నరగాయపాలెం సచివాలయం అంగన్వాడి సెంటర్లో పౌష్టిక ఆహారం మహోత్సవాలు కార్యక్రమంనిర్వహించారు. ఒకటో తారీకు నుండి 30వ తారీకు వరకు అన్ని అంగన్వాడి సెంటర్ నందు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఎం అనురాధ సూపర్వైజర్ నగరాజకుమారి ఎం ఎస్ కే కల్పన పౌష్టికాహారం లోని పోషక విలువలు గురించి తెలిపారు. నేటి మహిళలు మునగాకు గోంగూర మొదలగు ఆకుకూరలు లో ఉన్నటువంటి పోషక విలువలు చిరుధాన్యాలు పాలు గుడ్లు బాలామృతంతో వంటలు ఎలా చేసుకోవాలో వివరించారు అనంతరం గ్రామ లో వీధుల నందు వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంగనవాడి కార్యకర్తలు చేసిన వంటకాలు అందరికీ పెట్టి వాటిని ఎలా చేసుకోవాలో తల్లులకు అనీమియా గురించి వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎం.అనురాధ సూపర్వైజర్ నగరాజకుమారి అంగన్వాడి కార్యకర్తలు టి ధనలక్ష్మి జి పద్మ ఏవి పద్మావతి జి.ఎల్.పి కుమారి జి సునీత తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై ఆషా వర్కర్లకు అవగాహన కార్యక్రమం



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "మీకు తెలుసా?" హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఆషా డే రోజున ఏనుగుపాలెం పిహెచ్సి నందు జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి రెండు నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రామానాయక్ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలకు అందించే ఆరోగ్య సేవల గురించి తెలియజేసారు. హెచ్.ఐ.వి ఉన్న తల్లినుండి బిడ్డకు హెచ్.ఐ.వి రాకుండా, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రసవానంతరం కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాలపీకలు, సీసాలు శుభ్రముగా ఉంచుకోవటం, చేతులు శుభ్రపరుచుకోవటం, పోతపాలలో నీటి శాతం పెరిగితే విరోచనాలు, స్వాసకోస వ్యాధులు, పోషకాహార లోపాలు వస్తాయి, అవి రాకుండా చూసుకోవాలని తెలియజేసారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలసి జీవించాలి అని మాట్లడారు. ఎల్ టి రోజా మాట్లాడుతూ గర్భిణిస్త్రీలు హెచ్.ఐ.వి పరీక్షా తప్పనిసరిగా చేయించుకోవాలని, సిఫిలిస్ పరీక్షా కూడా చాల ముఖ్యమని తెలియజేసారు. ఆషా వర్కర్లు గర్భిణి స్త్రీలకు తప్పనిసరిగా ఈ పరీక్షలు చేయించాలని తెలియజేసారు.. హెచ్.ఐ.వి వచ్చిన తరువాత మందులు వాడుతూ జీవిత కాలాన్ని ఎలా పెంచుకోవాలో తెలియజేసారు,. రిస్క్ జనాభా , ఎఆర్టి మందులు, అపోహాలు గురించి తెలియజేసారు. ఆషా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి,. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు చెప్పటం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహాలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చునని చెప్పటం జరిగింది. కార్యక్రమంలో డా. రాజశేఖర్ సి.హెచ్.ఓ జే. యోగీస్వరమ్మ , పద్మావతి సూపర్వైజర్ కమల బాయి,శివ, రాజు, ఎఎన్ఎం లు , ఆషా వర్కర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్ స్టాఫ్, హాండ్స్ అఫ్ కంపాషన్ సిబ్బంది ఓ ఆర్ డబ్ల్యు ఎస్ కే. ఆషా, వై. విజయ ,గంగిరాజు, రిబ్క ,జక్రయ్య ఎస్.కే.రేహమత పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన జేసీ సూరజ్



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** యడ్లపాడు మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామములో గత కొన్ని రోజులు కురుస్తున్న అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి మంగళవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ మరియు నరసరావుపేట ఆర్డీవో స్వర్ణలత పరిశీలించారు .అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ విజయశ్రీ మండల వ్యవసాయ అధికారి సరిత, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి - సీఐ శ్రీనివాసరావు



**కారంపూడి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికీ ఇబ్బందులు కలగకుండా నిర్వహించుకోవాలని కారంపూడి సర్కిల్ సి.ఐ టి.వి శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. కారంపూడి పోలీస్ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో సి.ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ రహిత విగ్రహాలను వాడాలని, పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను ఉపయోగించ కూడదన్నారు. వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీస్ అనుమతి తీసుకోవాలని హెచ్ టిటిపిస్ //గణేష్ ఉత్సవ్. నెట్కు కానీ, లేదా వాట్సాప్ నెంబర్ 7995095800కు హాయ్ అని టైప్ చేసిన తరువాత ఒక లింక్ వస్తుందని ఆ లింకేపై క్లిక్ చేస్తే ఓటీపీ వస్తుందన్నారు. ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కలమ్స్ పూర్తి చేసి సబ్మిట్ చెయ్యాలన్నారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ 32పోలీస్ యాక్ట్ ప్రకారం కానీ లేదా బిఎన్ఎస్ సెక్షన్ 223ప్రకారం ఆరు నెలల జైలు శిక్ష, వేయి రూపాయలు జరిమానా లేదా రెండు విధించబడయ్యన్నారు. నిర్వాహకులు ముందుగా పోలీస్ అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించ కూడదని ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే లవ్డ్ స్పీకర్లను వినియోగించు కోవాలన్నారు. రాత్రి వేల మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబదించిన రూట్ మ్యాప్ ను ముందే తెలియజేయ్యాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డిజే శబ్దాలు, అశ్లీల డ్యాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద, పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు.

## ఈ- పంట నమోదు తప్పనిసరి : ఏవో సుగుణా బేగం



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** ఈ-పంటలో నమోదు అయిన రైతులకు ఉచిత పంటల బీమా పథకం వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ తెలిపారు. మండలంలోని పమిడిపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో జరుగుతున్న ఈ-పంట నమోదుని ఆమె పర్యవేక్షించారు. వాస్తవ సాగుదారులకు మేలు కలిగేలా ఖరీఫ్-2024 సీజన్ నుండి ఈ- పంట నమోదులో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందని, పంటను అమ్ముకోవడానికే పరిమితం కాకుండా, సాగు ఉత్పాదకాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి ఏ లబ్ధి పొందాలన్నా ఈ-పంట నమోదు వివరాలు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తమ పొలాల్లో నాట్లు వేసిన వారంలోపు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తాము ఎంత విస్తీర్ణంలో ఏయే రకాల పంటలు సాగు చేస్తున్నామనే వివరాలను వీఏఏ/వీహెచ్ఏల ద్వారా నమోదు చేయించుకోవాలని కోరారు. రైతులు తమ ఆధార్, భూమి గుర్తింపు పత్రాలు (పట్టాదార్ పాస్బుక్ లేదా సీసీఆర్సీ కార్డు), బ్యాంకు ఖాతా, ఫోన్ నంబర్ వివరాలను తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ జి.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ప్రత్తిపాటి : తెలుగు వీర మహిళలు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వస్తున్న వరద ప్రభావంతో పట్టణం వరద ముంపునకు గురి అయ్యేదని మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ వీర మహిళలు పాల్గొని మాట్లాడుతూ ఎపుడూ వరద ప్రభావానికి పేట పట్టణం పలు ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి నెలకు లేదని నేడుచిలకలూరిపేట పట్టణానికి, వచ్చిన భారీ వరదకు సైతం ఏ మాత్రం పట్టణ వాసులు ఇబ్బందికి గురి కాకుండా , పట్టణ ప్రజలు ప్రశాంతంగా వరద ప్రభావం లేకుండా ఊపిరి పీల్చుకునే విధంగా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకున్న చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు అని తెలిపారు. దూర దృష్టికి యావత్తు పేట పట్టణ వాసులు నీరాజనాలు పలుకుతున్నారని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలకలురిపేట పట్టణ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ వివిధ హోదాల్లో ఉన్న మహిళా నేతలు పాల్గొనడం జరిగింది.

## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి



రెంటచింతల మేజర్ న్యూస్ : మండలంలో గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రజలకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తీసుకువచ్చి సులభతరం చేసిందని ఎస్సై సిహెచ్. నాగర్జున తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు కమిటీ సభ్యుల వివరాలు, ప్రదేశం, విగ్రహంతో పాటు మండపం ఎత్తు, విగ్రహాన్ని ఏ రోజున పెడతారు? నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు? ఏ వాహనంతో తరలిస్తారు? తదితర వివరాలను దరఖాస్తులో తెలియజేయాల్సి ఉంటుందన్నారు. వివరాలను htps://ganeshutsav.net వెబ్ సైట్ ద్వారా నమోదు చేసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వెబ్ సైట్లో దరఖాస్తుదారుని ఫోన్ నెంబరు ఎంటర్ చేసి మండప ఏర్పాటుకు సంబంధించి నిరభ్యంతర పత్రం పొందవచ్చన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదని, మట్టితో కూడిన విగ్రహాలను ఉపయోగించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్సై నిర్వాహకులకు సూచించారు.

## తుఫాను వలన ఇబ్బంది లేకుండా రహదారి బాగు చేయించిన :కామినేని



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఎడ్లపాడు మండలంలోని బోయపాలెం గ్రామం గుండా పోవు కొండవీడు రహదారి తుఫాను వర్షపు తాకిడికి మరియు భారీ వాహనాల కుదుపుల వల్ల రాకపోకలను సాగించు వాహనదారులకు మరియు ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డును ఎడ్లపాడు మండల టిడిపి అధ్యక్షులు కామినేని సాయిబాబా ఆధ్వర్యంలో మంగళవారంతన సొంత జెసిపి తో బాగు చేయించి వాహనా దారులకు మరియు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వరద బాధితులకు బాసటగా టీడీపీ ప్రభుత్వం : మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పనికిమాలిన వైసిపి నాయకులు కొంతమంది ఇంకా ప్రజలను మోసం చెయ్యాలని ప్రయత్నించడం బాధాకరం అన్నారు. చంద్రబాబు నాయుడు ఇల్లు మునిగిపోయింది.. రాజధాని మునిగిపోయిందని ఇంకా సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారు. కేవలం రాజధాని అమరావతి మీద విషం వెళ్లగక్కటం విశారకరమన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ చంద్రబాబు మరియు ప్రభుత్వ అధికారులు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటే సాక్ష్యం లేని సాక్షి ఛానల్ లేనిపోని అపోహలు ప్రజల్లో కలిగిస్తుందని ఆరోపించారు.ఏ తుఫాను వచ్చినా, ఏ వరద వచ్చినా, ఏ రోజు ప్రజలను పట్టించుకోని గత వైకాపా ప్రభుత్వం మరియు గత ముఖ్యమంత్రి చెరువుల, కాల్వల పూడికలు తీయకుండా డ్రైనేజీ వ్యవస్థను భ్రష్టు పట్టించిన విధానం కళ్ళకు కనబడుతున్న అవేమి పట్టదన్నట్టు ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతూ వరదలను కూడా రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటుంటే ప్రతిపక్ష హోదా కావాలని నానా యాగి చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రజల వద్దకు రాకుండా వరదలను రాజకీయం చేస్తూ... నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా అవసరాలని స్వయంగా చూసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుని చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నంతకాలం తాడేపల్లి ప్యాలెస్ లో రాజభోగాలు అనుభవించాడే తప్ప ఏనాడూ ప్రజల్లో పర్యటించిన దాఖలాలు లేవని ఘాటుగా విమర్శించారు. ఇకనైనా దుష్ట రాజకీయాలు మానుకొని ప్రజలకు మేలు చేయాలని హితవు పలికారు.

## సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విజయవాడలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** వరద ప్రాంతాలు,పునరావాస కేంద్రాల వద్దకు వెళ్లి ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లు మంగళవారం పంపిణీ చేసిన నియోజకవర్గ శాసన సభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వరద బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. సమీప పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరిన శాసన సభ్యులు అధికారులతో వరద ముంపు కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు. ఆహారం అందుతుందా లేదా అని స్వయంగా చూస్తున్న ప్రతిపాటి కాలనీల చివర్లో ఉన్న ఇళ్లకు ఆహారం అందుతుందా లేదన్న అంశంపై ఆరా తెచ్చారు. స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# అధిక వర్షాలతో ఉద్యానపంటల్లో జాగ్రత్తలు తీసుకోవాలి



మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరం మండలములోని మల్లవోలు, పిల్లుట్ల గ్రామాలలో ఉద్యాన అధికారి, పిడుగురాళ్ళ వై. మోహన్ క్షేత్రస్థాయిలో ఉద్యాన పంటలను పరిశీలించి రైతులకు తగు సలహాలు, సూచనలు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురవడం వలన లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడి మిరప, పసుపు, కూరగాయ వంటి ఉద్యాన పంటల్లో నీరు నిలబడి ముంపునకు గురై నష్టం వాటిల్లుతుంది. ఈ పరిస్థితుల్లో అధిక తేమ వలన వేర్ల ద్వారా మొక్క అవసరమైన పోషకాలను తీసుకోలేదు. మొక్కలు ఉరకెత్తి తలలు వాల్చుతాయి. పంటలను తెగుళ్ళు ఆశించడమే కాకుండా సూక్ష్మధాతు లోపాలు కూడా ఎక్కువగా కనబడే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పంట దశ మరియు ముంపు ఉధృతిని బట్టి తగిన జాగ్రతలు పాటించినట్లైతే పంటను రక్షించుకొని నష్టాన్ని కొంతవరకు తగ్గించుకొనే అవకాశం ఉంది ఆయన అన్నారు.

**మిరప పంటను పరిశీన**

పొలంలో నిలిచిన నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాటు చేయాలి. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలి. ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రా. యూరియా కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. మొక్కలు వడబడి తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి 5 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ మరియు 19:19:19 5 గ్రా. కలిపిన ద్రావణాన్ని 4-5 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

ఇనుప ధాతులోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనపడినట్లయితే నివారణకు గాను 10 లీటర్ల నీటిలో 50 గ్రా.అన్నబేదితో పాటు 10గ్రా. నిమ్మఉప్పు కలిపి పిచికారి చేయాలి. నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుంది. పైపాటుగా ఎకరానికి అదనంగా 50 కిలోల యూరియా, 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ మరియు 200 కిలోల వేపపిండి వేయాలి. మొక్కలు తేరుకున్న తర్వాత అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాల మిశ్రమం 5గ్రా./లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారిచేయాలి. అధికవర్షాలకు పూత మరియు కాయ దశలో ఉన్న మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ, కానోఫోర తెగులు, ఎండు తెగులు ఆశించే అవకాశం వుంది కాబట్టి ముందుజాగ్రత్త చర్యగా 10 లీటర్ల నీటికి 30గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ మరియు 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ కలిపిన ద్రావణం (లేదా) కార్బండిజమ్ 1గ్రా. లీటరు నీటికి (లేదా) మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసి వీటి వ్యాప్తిని అరికట్టాలి. పంట నాటి 100 రోజుల పై బడినట్లైతే కాయ కుళ్ళు ఆశించే అవకాశం ఉంది. కావున ముందు జాగ్రత్తగా క్లోరోథలోనిల్ 2 గ్రా లేదా థయోఫినైట్ మిథైల్ 2గ్రా లేదా మాంకోజెబ్ ఒకార్బండజమ్ 2.5 గ్రా లేదా డై ఫిన్ కొనజోల్ 0.5మీ.లీ ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. రెండు లేదా మూడు సార్లు ఒక మందు తరువాత ఒకటి పిచికారి చేయాలి. ఎండు తెగులు వ్యాప్తిని అరికట్టుటకు 5గ్రా కాపర్ ఆక్షి క్లోరైడ్ లేదా 2గ్రా కార్బండజింను ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పాదులలో పోయాలి. మిరప పంట పూర్తిగా ముంపుకు గురయి పంటకు నష్టం వాటిల్లిన ప్పుడు, పంటను తీసివేసి ప్రత్యామ్యాయంగా వేరొక పంటను సాగు చేయాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ ఏ ప్రభాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లిముంత శివరామకృష్ణ స్మారక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాస రెడ్డి




**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలం 75 త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి బొల్లిముంత శివరామకృష్ణ స్మారక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఇస్తున్నట్లు బొల్లిముంత ఫౌండేషన్ నిర్వాహకులు మంగళవారం తెలియజేశారు. గత 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులగా విద్యారంగంలో చేస్తున్న కృషికిమరియు వ్యాసరచన ద్వారా తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారాన్ని శ్రీనివాస రెడ్డికి ఇస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెనాలిలో జరిగే ఒక కార్యక్రమంలో వివిధ రంగాల్లోని ప్రముఖ వ్యక్తులు పాల్గొని పురస్కారాలాను ప్రదానం చేస్తారు. ఉపాధ్యాయుడిగా, రంగస్థల నటుడిగా, ఉద్యమకారుడిగా, కమ్యూనిస్టు కార్యకర్తగా,రాజకీయ నాయకుడిగా, రచయితగా, సంపాదకుడిగా, సినీ రచయితగా విభిన్న భూమికలు నిర్వహించి అన్నిటా తమదైన ముద్ర వేశిన మహనీయుడు బొల్లిముంత శివరామకృష్ణ పేరిట ఇస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి తాను ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాస రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు సంఘం గుంటూరు,పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.తిరుమలేష్,అర్. శ్రీనివాస రెడ్డి,ఎస్.ఎంసి చైర్మన్ జి.పున్నారావు, పాఠశాల ఉపాధ్యాయులు,ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**నూజెండ్ల మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మవారిపాలెం పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీకి చెందిన 50 కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చిన నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యం, 1 కిలో కందిపప్పు, 1కిలో పంచదార, 1 ఒక కిలో నూనె అందజేస్తున్న తహసిల్దార్ రమేష్ కుమార్, టిడిపి నాయకుడు గంగినేని బాబు తదితరులు అందజేశారు.



# శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను ఉపయోగిం చుకుని తద్వారా విజ్ఞానం సముపార్జించుకోని, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని మర్రి రాజశేఖర్ సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగయువతకు ఉద్యోగ లక్ష్య సాధనలో గ్రంధాయాల తోడ్పాటు ఎంతో ఉందన్నారు. ప్రతీ విద్యార్థి పఠన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని, పుస్తకం మనిషిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని చెప్పారు. అనంతరం పలువురు గ్రంధాలయంలోని పాఠకులు మర్రి రాజశేఖర్ని కలిసి ఆనాడు తమరి ద్వారానేఈ సొంతభవనాన్ని సమకూర్చారంటూ అభినందనలు తెలిపి పలు సూచనలు, సమస్యలు ప్రస్తావించారు.ఆధునిక వసతులతో కూడిన సొంతభవనాన్ని నిర్మించిన ఘనత మర్రి రాజశేఖర్ దిఅనిగుర్తు చేశారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అయితే ఆన్‌లైన్ పరీక్షలకు సంసిద్ధమవటానికి అవసరమైన కంప్యూటర్లు కనీసం నాలుగు ఏర్పాటు చేయాలని కోరారు. దీనితో పాటు గ్రంధాలయానికి వచ్చే పాఠకులకు టాయిలెట్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీటిని ఏర్పాటు చేస్తే సౌకర్యంగా బాగా ఉంటుందని వెల్లడించారు. గ్రంధాలయంలో అభివృద్ది పనులు ఏమి చేపట్టడం లేదని చెప్పారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాఠకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులుగేరా లింకన్, బైరా వెంకట కోటి, సాతులూరు కోటి, ఏవీఎం సుభాని ,హిదయ తుల్లా, నిమ్మల మురళీకృష్ణ, జమీర్, ఆరా సుభాని, దండా శ్రీరామ్మూర్తి, కరీముల్లా, హమద్, మహబుల్లా, జల్లెడ గణేష్, దేవరకొండ గోపి, లింగాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణలో సమన్వయ లోపం మాట రాకూడదు : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** కొన్నిరోజులుగా పడుతున్న భారీవర్షాలు, వరదల పరిస్థితుల నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో విపత్తు నిర్వహణకు సంబంధించి ఎక్కడా సమన్వయలోపం అన్న మాట రాకూడదని అధికారులకు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయ్యులు ఆదేశాలు జారీ చేశారు.. ముఖ్యమైన విభాగాల అధికారులందరూ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పలు ప్రాంతాలను ముంచేసిన భారీ వర్షాలు ఇంకా ఉండొచ్చన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో వరద పరిస్థితులపై ఆయన జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో వరద ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటలపై వర్షాల ప్రభావం, రైతులకు సాయం అందించాల్సిన అవసరం ఉంటే ఆ వివరాలు తెలియజేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మరోసారి స్పష్టం చేశారు. రెవెన్యూ విభాగంతో కలసి పంటనష్టం అంచనాలను వేగంగా రూపొందించాలన్నారు. నీటమునిగిన పొలాలను వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. పంచాయతీ రాజ్ రాజ్ విభాగం తరపున గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు, రక్షిత మంచినీరు, ముంపునకు గురైన ప్రాంతాల్లో బ్లీచింగ్, అవసరమైన చర్యలు ఉంటే తీసుకోవాలన్నారు. అలానే ఆర్&బీ విభాగంతో సమన్వయం చేసుకుని రహదారులు ఎక్కడైనా




గుంతలు, కోతకు గురైతే మరమ్మతులు చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎక్కడైనా ఇళు కూలిపోవడం, దెబ్బతింటే పరిహారానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇప్పటికే విషజ్వరాలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితుల్లో వర్షాలూ జతకలవడంతో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తపడాలని వైద్యారోగ్యశాఖ విభాగానికి సూచించారు ఎమ్మెల్యే జీవీ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని. గ్రామాల్లో ఉండే ఆరోగ్య కార్యకర్తలను అప్రమత్తంగా ఉంచి ఎప్పటికప్పుడు గ్రామాల్లోని పరిస్థితిని సమీక్షిస్తుండాలన్నారు. అవసరమైన చోట గ్రామాల్లో వైద్య శిబిరాలు పెడితే మేలేమో

- వరద పరిస్థితులపై అధికారులతో ఎమ్మెల్యే జీవీ జూమ్ సమావేశం
- ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశం

చూడాలన్నారు. దోమల బెడద లేకుండా వినుకొండ పట్టణంలోని వార్డులతో పాటు గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ స్థానికంగా దెబ్బతిన్న నీటి వనరుల వివరాలు సేకరించాలని... చెరువులు తెగిపోవడం, కాల్వలకు గండ్లు పడటం లాంటివి ఉంటే వాటి మరమ్మతులకు చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాక కాల్వలు, చెరువులకు ఎందుకు గండ్లు పడ్డాయనే సమాచారం కూడా సేకరించాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు పడిపోవడం లాంటివి జరిగితే వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయాలి అని విద్యుత్‌శాఖ వారికి సూచించారు. వినుకొండ పట్టణ, గ్రామీణ సీఐలు, నూజండ్ల, శావల్యాపురం, ఈపూరు, బొల్లాపల్లి మండలాల ఎస్సైలతో చర్చించి సహాయ చర్యల్లో తోడుగా ఉండాలన్నారు. మరీ ముఖ్యంగా 5, 6 తేదీల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారని ఈ పరిస్థితుల్లో.. ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించాలి.. ఆలస్యం చేయొద్దని అన్నివిభాగాల అధికారులకు స్పష్టం చేశారు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉండాలన్నారు.

## ఈ- పంట నమోదు తప్పనిసరి : ఏ.డి.ఏ. శ్రీకృష్ణదేవరాయలు



మాచవరం ,మేజర్ న్యూస్ : :-ఈ-పంటలో నమోదు అయిన రైతులకు ఉచిత పంటల బీమా పథకం వర్తిస్తుందని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండల కేంద్రమైన మాచవరం రైతు సేవా కేంద్రం1 పరిధిలో జరుగుతున్న ఈ-పంట నమోదుని గురించి పర్యవేక్షించారు. వాస్తవ సాగుదారులకు మేలు కలిగేలా ఖరీఫ్%-%2024 సీజన్ నుండి ఈ- పంట నమోదులో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందని, పంటను అమ్ముకోవడానికే పరిమితం కాకుండా, సాగు ఉత్పాదకాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి ఏ లబ్ధి పొందాలన్నా ఈ-పంట నమోదు వివరాలు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రం 1 తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. రైతు సేవ కేంద్రమునకు వచ్చిన రైతులతో ప్రస్తుతం భారీ వర్షాలకు రైతులు తమ పొలాల్లో పైరు నష్టపోకుండా పలు సూచనలు సలహాలను అందజేశారు. ఏవో రావమ్మ మాట్లాడుతూరైతులు తమ పొలాల్లో నాట్లు వేసిన వారంలోపు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తాము ఎంత విస్తీర్ణంలో ఏయే రకాల పంటలు సాగు చేస్తున్నామనే వివరాలను వీఏఏ/వీహెచ్ఏల ద్వారా నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు తమ ఆధార్, భూమి గుర్తింపు పత్రాలు (పట్టాదార్ పాస్‌బుక్ లేదా సీసీఆర్‌సీ కార్డు), బ్యాంకు ఖాతా, ఫోన్ నంబర్ వివరాలను తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వి. హెచ్.ఏ కరుణ కుమారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

**నూజెండ్ల మేజర్ న్యూస్:** మండలంలోని కొత్త చెరువుకొమ్మపాలెం గ్రామానికి చెందిన పార చిన్న వెంకయ్య ఫోన్ రెడీమి 13 సి ను పోగొట్టుకోగా ఐనవోలు ఎస్సై బీవీ కృష్ణారావు పల్నాడు ఎస్పి సహకారంతో రికవరీ చేసి అప్పగించినారు.



# పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎస్సై సతీష్



**మాచవరం, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని మాచవరం ఎస్సై సతీష్ అన్నారు వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మాచవరం పోలీస్ స్టేషన్ లో సోమవారం ఆయన మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం ద్వారా అవి పెరిగి కార్బన్ డయాక్సైడ్ ను పిలుస్తూ మానవులకు అవసరమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తాయని అలాగే మొక్కలు పెంచడం వల్ల పర్యావరణాన్ని కూడా పరిరక్షించుకోవచ్చునని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు వంటరీ . హనుమంతరావుటిడిపి సీనియర్ నాయకులు మాలపాటి మల్లయ్య హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీయేతర ప్రాంతము చెట్ల పెంపకంపై అవగాహన



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : అటవీ యేతర ప్రాంతంలో చెట్ల పెంపక కార్యక్రమంలో భాగంగా చాగంటివారిపాలెం గ్రామంలో అవగాహన, శిక్షణ సదస్సు రైతులకు ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా రైతులకు అగ్రో ఫారెస్ట్రీ మీద అవగాహన ,శిక్షణ సదస్సులో ఉద్యాన వన మొక్కలు అలాగే అడవి జాతి మొక్కలను వ్యవసాయ భూమిలో నాటితే దానివల్ల వచ్చే ఉపయోగాలను, అదనపు ఆదాయం గురించి రైతులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ట్రీస్ ఔట్సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా (టిఓఎఫ్ఐ) ప్రోగ్రాం సి సి వెంకటేష్ నేతృత్వంలో పావని జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్రికల్చర్ ఆఫీసర్. అరుణ చెట్ల పెంపక ప్రాధాన్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సి సి అనిల్ గ్రామ నాయకులు, రైతులు హాజరవ్వడం జరిగింది.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**మాచవరం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాచవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ సినీ, రాజకీయ ప్రస్థానంలో తన వ్యక్తిత్వంతో ప్రత్యేకతను, కోట్లాదిమంది అభిమానులను, కార్యకర్తల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న మహోన్నత వ్యక్తి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ముందుగా డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేసి జనసేన అభిమానులకు పంచారు.

# ప్రజారోగ్యాన్ని పరిరక్షించండి : ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** కురుస్తున్న వర్షాలతో అంతంత మాత్రంగా ఉన్న ప్రజారోగ్యం మరింతగా దిగజారే పరిస్థితి ఉందని, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు చోట్ల సీజనల్ వ్యాధులు విజృభించాయని, డయేరియా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌తో ప్రజలు ఇ బ్బంది పడుతున్నారని వెల్లడించారు. పల్నాడు జిల్లాలోనూ ఇటీవల డయేరియా విజృంబించిందని, స్వయాన మున్సిపల్ శాఖ మంత్రి పర్యటించినా కట్టడి కాలేదన్నారు. కూలీ నాలీ చేసుకొనే ప్రజలు చిన్నపాటి అనారోగ్యం సంబవించినా ఆ ప్రభావం కుటుంబంపై పడుతుందన్న విషయాన్ని పాలకులు గమనించాలన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు అంటు వ్యాధుల భారిన పడకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు ఆసుపత్రులు, పీహెచ్‌సీలలో మందుల కొరత రాకుండా చూడాలని కోరారు. . ముఖ్యంగా గ్రా మీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున చెత్తాచెదారం పేరుకు పోకుండా చూ డాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు మరింత



త్వరగా వ్యాపించే అవకాశా లున్నా యన్నారు. ఆస్పత్రుల్లో రోజువారీ ఓపీ పెరుగుతుండగా వారిలో సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్నావారి సంఖ్య కూడా అధికం గా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధులు విజృబిస్తున్న ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులను నిర్వహింపచేయాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సుభాని డిమాండ్ చేశారు. వ్యాధులు దరిచేరక ముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు.

## విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పమిడి లక్ష్మీనారాయణకు తమ యూనివర్సిటీ ఈఈఈ విభాగంలో పీహెచ్డీ పట్టా అందజేసిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈయన "ఫేసర్ మెజర్‌మెంట్ యూనిట్ ప్లేస్‌మెంట్ విత్ కంప్లీట్ అబ్జర్వబిలిటీ ఫర్ డైనమిక్ స్టేట్ ఎస్టిమేషన్ ఇన్ పవర్ సిస్టమ్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేసారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లోని ప్రొఫెసర్ మెర్సి రోసలీనా గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం ఎస్‌సీఐ%-%1, స్కోపస్ జర్నల్స్%-%3, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు 2 ప్రచురించారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టాపొందిన పమిడి లక్ష్మీనారాయణను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషన్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## విజయవాడలో పర్యటించిన ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు ఎమెల్యే బూర్ల రామాంజనేయులు మంగళవారం విజయవాడలో పర్యటించారు. వరదలో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్న విజయవాడ చిట్టీనగర్ 47వార్డు ప్రజలు సుమారు పదివేల మందికి ఆహార పొట్లాలు, తాగునీరు అందజేశారు. నియోజకవర్గం నుండి సుమారు 50మంది తెలుగు దేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాస రావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

## పంట పొలాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల



**తెనాలి రూరల్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్,ఈరోజు సాయంత్రం తెనాలి మండలంలోని కొలకలూరు, కాజీపేట మరియు హాఫ్ పేట గ్రామాల్లో భారీ వర్షం కారణంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.అనంతరం బాధితులకు కావలసిన సహాయ సహకారాలకు, తగిన ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసేవిధం గా తగు చర్యలు తీసుకోవటం జరిగిందని అయన తెలిపారు.మంత్రి వెంట వివిధ శాఖల అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు బాసటగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### శ్రీ భ్రమర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నార్తులకు భారీగా భోజనాలు పంపిణీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజయవాడ వరద బాధితులకు శ్రీ భ్రమర ట్రస్ట్ అధినేత గళ్ళా రామ చంద్రరావు సహకారంతో అన్నార్తులకు 10 ,000 భోజన ప్యాకెట్లు 20,000 వాటర్ బాటిళ్ల వాహనాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం. పచ్చ జెండా ఊపి పంపారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... అకాల వరద భీభత్సానికి విజయవాడ పూర్తిగా మునిగిపోవటం, సుమారుగా 1,2 లక్షల మంది వరదల్లో ఉండటం బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయని, విపత్తుల సమయంలో ప్రజలకి అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీయేనని, సమర్ధుడయిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు గత 2రోజుల నుండి విజయవాడలోనే ఉంటూ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారన్నారని ప్రజలు కంగారుపడవద్దని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి తెలుగుయువత రావిపాటి సాయి కృష్ణ నేతృత్వంలో 50మంది యువకులు వాలంటీర్లుగా సేవలందించారన్నారని, తానూ కూడా ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అడిగిన వెంటనే శ్రీ భ్రమర ట్రస్ట్ ద్వారా 10,000 భోజనాలు అందజేసిన గళ్ళ రామ చంద్రరావుకు, 20,000 వాటర్ బాటిళ్లను అందజేసిన ఆంధ్రప్రదేశ్ హెూటల్ అసోసియేషన్ వారికి ఎమ్మెల్యే మాధవి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, మండలపు బంగారు బాబు,వై. సాంబశివరావు, పి.సుబ్రమణ్యం, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రతకే తొలి ప్రాధాన్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆంధ్రప్రదేశ్ లో ఆడపిల్లల భద్రతకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం స్టాల్ హై స్కూల్ బిసి వసతి గృహాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు. నిన్న ఈ బిసి హాస్టల్ లోని 4మంది విద్యార్థులను వేధిస్తున్నారని నగరపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యిందని క్షేత్ర స్థాయిలో తాను పరిశీలించటానికి వచ్చానని, విద్యార్థినులతో మాట్లాడి ఇక్కడ జరుగుతున్న తతంగాన్ని మొత్తం అడిగితెలుసుకున్నారు. గత 2 సంవత్సరాల నుండి ఇలాగే జరుగుతున్నదని, గంజాయి బ్యాచ్ నేరుగా వసతి గృహంలోకి నేరుగా వచ్చి తీవ్రంగా ఇబ్బంది పెడ్తున్నారని విద్యార్థినుల ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేసారు. వసతి గృహం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలు వస్తున్నాయని, ఆహారం కూడా సరిగ్గా ఉండటం లేదని, మరుగు దొడ్లకు సరయిన డోర్లు లేవని, వార్డెన్ మరియు నిర్వాహకుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## వరద బాధితులకు సాయం చేసిన డాక్టర్ షామా సుల్తానా...



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం మొత్తం అతలాకుతలం అయిపోయింది. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో జనం బిక్కుబిక్కుమంటూ ఇళ్లపైకి ఎక్కి ప్రాణాలు రక్షించుకుంటున్నారు. ఇక తినడానికి తిండి లేక, తాగడానికి నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు.. ఇలా ఎవరికి తోచిన సహాయాన్ని వారు వరద బాధితుల కోసం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే హెూప్ విన్ హాస్పిటల్ కో ఫౌండర్ డాక్టర్ షామా సుల్తానా మాట్లాడుతూ వరదలు వల్ల జనజీవనం స్తంభించిందని ఎవరికి తోచినట్టుగా ఎంతోకొంత సహాయం చేయాలని ఆమె కోరుతూ నంబూరు లోని యానాది కాలనీలో 60 కుటుంబాలకి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హెూప్ విన్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు

## వరద బాధితులకు వైసిపి రూ.కోటి ఆర్థిక సాయం..



**అమరావతి, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, వరద నీటి ప్రవాహానికి ఏపీ ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ తరపున రూ.కోటి ప్రభుత్వానికి ప్రకటించారు. అమరావతి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, పలువురు మాజీ మంత్రులు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ నేతలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరద బాధితులకు ఆర్థిక సాయం ఇవ్వాలని సమావేశంలో వైఎస్ జగన్ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలో సోమవారం తాను చేసిన పర్యటనలో వరద బాధితుల సమస్యలను స్వయంగా చూశానని జగన్ అన్నారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని జగన్ వివరించారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : కమిషనర్



**గుంటూరు సిటీ( మేజర్ న్యూస్):** గుంటూరు నగర శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రధానంగా విలీన గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక బుడంపాడులోని పలు ప్రాంతాలను, రిజర్వాయర్ ని పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. బుడంపాడు చెరువు వైపు నివాసాలకు వెళ్లే రోడ్ వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్న స్థానికుల అభ్యర్ధన మేరకు తక్షణం ప్యాచ్ వర్క్ చేపట్టాలని, అవసరం ఉన్న ప్రాంతంలో కల్వర్ట్ నిర్మాణంకు అంచనాలు వేసి తమకు పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ లో మోటర్లు సరిగా పని చేయకపోవడం వలన పూర్తి స్థాయిలో సరఫరా సాధ్యం కావడం లేదని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బుడంపాడు చెరువు వాకింగ్ ట్రాక్ కొన్ని ప్రాంతాల్లో కుంగి వాకింగ్ కి ఇబ్బందిగా ఉందన్న స్థానికుల అభ్యర్ధన మేరకు వాకింగ్ కి వీలుగా మరమత్తులు చేపట్టాలని ఏఈని ఆదేశించారు. పర్యటనలో ఎస్.ఈ. శ్యాం సుందర్, ఈఈ కొండారెడ్డి, డిసిపి శ్రీనివాస్, ఏసీపి అజయ్ కుమార్, టిపిఎస్ సువర్ణ కుమార్, ఏఈల రవి కిరణ్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.